## పాలమూరు ప్రజాగర్జన సభను విజయవంతం చేద్దాం

**- పాలమూరు ప్రజాగర్జన సభ షాద్‌నగర్ ఇంఛార్జీ పాపారావు**



పోస్టర్‌ను విడుదల చేస్తున్న బీజేపీ నాయకులు.

**షాద్‌నగర్, సెప్టెంబర్ 30, (ప్రభాతవార్త) :** ఉమ్మడి పాలమూరు జిల్లాలోని భూత్పూర్ మండల కేంద్రంలో నిర్వహించే పాలమూరు ప్రజా గర్జన సభను విజయవంతం చేద్దామని పాలమూరు ప్రజా గర్జన సభ షాద్‌నగర్ ఇంఛార్జీ పాపారావు అన్నారు. శనివారం షాద్‌నగర్ పట్టణంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో పార్టీ సీనియర్ నాయకులతో కలిసి ఆయన విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... పాలమూరు ప్రజా గర్జన సభకు దేశ ప్రధాని నరేంద్రమోడీ హాజరవుతున్నారని, సుమారు 35 వేల కోట్ల పనులను ప్రారంభించబోతున్నాట్లు ఆయన మీడియాకు తెలిపారు. ప్రారంభోత్సవాల అనంతరం భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సభకు నియోజకవర్గంలోని ప్రతి బీజేపీ కార్యకర్త తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. మధ్యాహ్నం నిర్వహించే ఈ సభలో నరేంద్రమోడీ ప్రసంగిస్తారని ఆయన వివరించారు. పేదల సంక్షేమం కోసం, అణగారిన వర్గాల అభివృద్ధికోసం, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధియే లక్ష్యంగా మోడీ ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ సభను విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి బీజేపీ కార్యకర్త, నాయకులపై ఉందని, అధిక సంఖ్యలో తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం పాలమూరు ప్రజా గర్జన సభ వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సమావేశంలో బీజేపీ సీనియర్ నాయకుడు శ్రీవర్ధన్‌రెడ్డి, అందెబాబయ్య, మిథున్‌రెడ్డి, విజయ్‌కుమార్, వెంకటేశ్వర్‌గుప్త, ఋషికేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌ఎంఎంఎస్‌ఎస్ స్కాలర్‌షిప్ అర్హత పరీక్ష కోసం దరఖాస్తులు చేసుకోవాలి

**- జిల్లా విద్యాశాఖ అధికారి విజయ కుమారి**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబరు 30, ప్రభాతవార్త :**
2023-2024విద్యా సంవత్సరంనకు సంబంధించి 8వ తరగతి చదువుతున్న ప్రభుత్వ, లోకల్‌బాడీ, జిల్లా పరిషత్, ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలల్లో చదివే విద్యార్థులు మాత్రమే ఎన్ఎంఎంఎస్ఎస్ స్కాలర్‌షిప్ అర్హత పరీక్షకు అర్హులని, ఆన్‌లైన్‌లోనే అక్టోబరు 13వ తేదీ వరకు ధరఖాస్తులు చేసుకోవాలని మేడ్చల్ జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి సూచించారు. అర్హులుగా ఉన్న వారంత ధరఖాస్తులు చేసుకోవాలని ఆమె సూచించారు. బిఎస్ఇ.తెలంగాణ.జిఓవి.ఇన్ ను వెబ్‌సైట్‌లో మరిన్ని వివరాల కోసం సంప్రదించాలని డిఇఓ విజయకుమారి సూచించారు.




## 4వ తేదీ నుంచి బతుకమ్మ చీరెల పంపిణీకి శ్రీకారం

**-జిల్లాకు అందిన 3లక్షల45వేల బతుకమ్మ చీరలు : డిఆర్‌డిఓ పద్మజారాణి**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి : సెప్టెంబరు 30, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అక్టోబరు 4వ తేదీ నుంచి బతుకమ్మ చీరెల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని మేడ్చల్ జిల్లా డిఆర్‌డిఓ కె. పద్మజారాణి పేర్కొన్నారు. బతుకమ్మ పండుగ సందర్భంగ ప్రభుత్వం అందించే బతుకమ్మ చీరెల పంపిణీ నిమిత్తం జిల్లా స్థాయిలో మూడు గోడౌన్లలో బతుకమ్మ చీరెలను స్టాకు ఏర్పాటు చేశామని ఆమె తెలిపారు. శామీర్‌పేట మండల మహిళా సమాఖ్య భవనంలో, చింతల్‌లోని భగత్‌సింగ్ నగర్ కమ్యూనిటీ హాల్ గాజులరామారంలో, మల్లీ పర్పస్ ఫంక్షన్‌హాల్ గాంధీనగర్, రామంతాపూర్ ఉప్పల్‌లో ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. జిల్లాలోని తెల్ల రేషన్‌కార్డు ఉండి 18సంవత్సరాలు వయస్సు పూర్తి అయిన మహిళలు వీటికి అర్హులని అన్నారు. ఇప్పటి వరకు మేడ్చల్ జిల్లాకు 3లక్షల45వేల బతుకమ్మ చీరెలు పంపిణీ కోసం అందినట్లు ఆమె వివరించారు. అక్టోబరు 3వ తేదీ నుంచి గోడౌన్‌ల నుంచి మండ లాలకు, మున్సిపాల్టీలకు,జిహెచ్ఎంసిల ఆయా ప్రాంతాలకు తరలిస్తారని జిల్లా డిఆర్‌డిఓ పద్మజారాణి పేర్కొన్నారు.

# పేదోడి వైద్యానికి భరోసా



ఆమనగల్లు ప్రభుత్వ ఆసుపత్రి భవనం

**-50పడకల ఆసుపత్రిగా స్థాయి పెంపు**
**-ఆమనగల్లు, మాడ్గుల, కడ్తాల, తలకొండపల్లి మండలాలకు మేలు**
**-17.50కోట్లతో భవన నిర్మాణం**
**-నేడు శంకుస్థాపన చేయనున్న ఆరోగ్యశాఖమంత్రి హరీష్‌రావు**

**ఆమనగల్లు, సెప్టెంబర్30, ప్రభాతవార్త:**
ఆమనగల్లు ప్రభుత్వ ఆసుపత్రి పేద, మధ్య తరగతి రోగుల పాలిట వరంలా మారనుంది. ఆమనగల్లు సిహెచ్‌సి ఆసుపత్రిని 50పడకలుగా స్థాయి పెంచి నూతన భవనానికి పభుత్వం భారీగా నిధులు కేటాయించింది. దీంతో ఆమనగల్లు ఆసుపత్రి భవిష్యత్తులో ఉత్తమ సేవలందించేందుకు సిద్ధం కానున్నది. ఏకంగా 17.50కోట్ల నిధులు ప్రభుత్వం మంజూరు చేయడంతో ఆదివారం ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్ అధ్యక్షతన ఆరోగ్యశాఖమంత్రి హరీష్‌రావు చేతుల మీదుగా భవన నిర్మాణానికై శంఖుస్థాపన చేయనున్నారు. పిహెచ్‌సి సేవలందించిన ఆమనగల్లు ఆసుపత్రి గత ఏడాది క్రితం జాతీయ వైద్య విధాన పరిషత్‌లో విలీనం చేసింది. కాలక్రమేణా ప్రజల డిమాండ్ మేరకు దానిని రాష్ట్ర ప్రభుత్వం 50 పడకల ఆసుపత్రిగా ప్రకటించి నిధులు కేటాయించింది. ఆమనగల్లు పూర్వ సమితీలో సరైన వైద్యం లేక పేద ప్రజలు ఏళ్ళ తరబడిగా చాలా ఇబ్బందులు పడ్డారు. చిన్న వైద్యానికి సైతం హైదరాబాద్‌పై ఆధారపడడంతో వ్యయ ప్రయాసాలు, ఆర్థిక సమస్యలతో సతమతమయ్యారు. దీంతో ఆమనగల్లు ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించాలని చాలా ఏళ్ళుగా ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. పార్టీలు సైతం ఉద్యమాలు చేసిన సంధర్భాలు ఉన్నాయి. కాగా ఎట్టకేలకు స్థానిక ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ ఎన్నికల హామీ మేరకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి ఆమనగల్లు ఆసుపత్రి స్థాయి పెంపును చేపట్టి ప్రజాకాంక్షను నెరవేర్చారు. దీంతో ఆమనగల్లుతోపాటు తలకొండపల్లి, కడ్తాల, మాడ్గుల మండలాలకు రోగులకు నాణ్యమైన వైద్య సేవలందించనున్నది. భవన నిర్మాణం కొరకు ప్రభుత్వం నిధులు కేటాయించడంతో ప్రజలు మరింత సంతోషం వ్యక్తం చేశారు. దశాబ్దాల క్రితం కట్టిన ఆమనగల్లు ఆసుపత్రి భవనం సిహెచ్‌సికి అనువుగా లేకపోవడమే కాకుండా నేడు అది శిథిలావస్తుకు చేరుకుంది. వసతుల లేమితో పేద రోగులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. తూతూ మంత్రంగా వైద్యం అందిస్తున్న ఆసుపత్రి జాతీయ వైద్య విధాన పరిషత్‌లో విలీనం చేసిన తరువాత సేవలపై భరోసా కల్గడమే కాకుండా మెరుగైన వైద్యంతో ప్రస్తుతం రోజుకు దాదాపుగా 300మంది ప్రజలు ఆసుపత్రి సేవలను పొందుతున్నట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపారు.

## చేవెళ్ల సహకార సంఘం అభివృద్ధికి నిరంతరం కృషి

**-చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి**

**చేవెళ్ళ, సెప్టెంబరు 30, ప్రభాతవార్త**
చేవెళ్ల సహకార సంఘం అభివృద్ధికి నిరంతరం పాటుపడుతున్నామని చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి అన్నారు. శనివారం చేవెళ్ల సహకార సంఘం భవనంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ చేవెళ్ల సహకార సంఘం పాత భవనం శిధిలావస్దకు చేరుకోవడంతో స్వంత డబ్బులతో నూతనంగా భవనంను నిర్మాణంను చేపడుతున్నామన్నారు. సహకార సంఘంలోని రైతులకు అందుబాటులో ఉంటూ వారికి అవసరమైన వసతులను కల్పించడదంతో పాటు రుణాలను అందించామన్నారు.2013 చేవెళ్ల సహకార సంఘం ఎన్నికల్లో 6 స్దానాలు గెలిచి చైర్మన్ పదవిని చేపట్టానని, తదనంతరం సహకార సంఘం అభివృద్ధికి పాటుపడ్డానన్నారు.2020 సహకార సంఘం ఎన్నికల్లో 9 స్దానాలు గెలుపోంది రెండవ సారి చైర్మన్ పదవిని చేపట్టమన్నారు. సహకార సంఘంను అన్ని విధాలుగా అభివృద్ధి చేపడుతున్నామన్నారు. భవనంను కూలీపోయోందుకు సిద్దంగా ఉండటంతో స్వంత డుబ్బులతో నిర్మించడం జరుగుతుందన్నారు. భవనానికి సుమారు రూ.30 లక్షల రూపాయలతో నూతనంగా భవనంను నిర్మిస్తున్నామన్నారు. తన రాజకీయం సహకార సంఘం చైర్మన్ నుండి మొదలైందని, సహకార సభ్యులు,చేవెళ్ల ప్రజల అశీస్సులతో రెండు పర్యాయాలుగా చైర్మన్‌గా కొనసాగుతూ అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల సర్పంచ్ బండారి శైలజ, పిఎసిఎస్ వైస్ చైర్మన్ చిల్కూరి వెంకటేష్,డైరెక్టర్‌లు దామోదర్‌రెడ్డి, పోతుగంటి రాములు, ఉపసర్పంచ్ గంగియాదయ్య, కాంగ్రేస్ పార్టీ మహిళ అద్యక్షురాలు దేవర సమత, మాజ ఉపసర్పంచ్ టెకులపల్లి శ్రీనివాస్‌యాదవ్, వార్డు సభ్యులు జంగన్నోళ్ల హరిక్రిష్ణా, కో ఆప్షన్ సభ్యుడు చాకలి నారాయణ, సిఇఓ వెంకటయ్య తదితరులు


చేవెళ్ల సహకార సంఘం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి

## పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం : చైర్‌పర్సన్

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:**
ప్రజలు ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా రోగాలకు దూరంగా ఉండవచ్చని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, కమీషనర్ ఎండీ.సాబేర్‌అలీ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్‌లోని పలు వార్డుల్లో శనివారం 'స్వచ్ఛతహీసేవా' స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా అధికారులు, ప్రజాప్రతినిధులు పరిశుభ్రత పనులు చేపట్టారు. చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్, కమీషనర్ సాబేర్‌అలీ, వైఎస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డిలతో పాటు కౌన్సిలర్లు, కొండాపూర్ విజ్ఞాన్ కళాశాల విద్యార్థులు రహదారిపై రోడ్లను ఊడ్చి చెత్తను తొలగించారు. పలు వార్డు చౌరస్తాలో ప్లాస్టిక్ కవర్లు ఏరివేసి స్వచ్ఛసర్వేక్షణ్‌పై దుకాణదారులకు అవగాహన కల్పించారు. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా ప్రజలు జూట్,బట్ట సంచులను వినియోగించాలన్నారు. ప్రజలు స్వచ్ఛభారత్‌లో భాగస్వాములై పరిశుభ్రమైన పట్టణంగా ఘట్‌కేసర్‌ను తీర్చిద్దిడానికి సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, బండారి అంజనేయులు, బర్ల శశికళ, కడుపొల్ల మల్లేశ్, షేక్‌జహంగీర్, కుతాడి రవీందర్, పర్యావరణ ఇంజనీర్ రాజేశ్, మాజీ ఎంపిటిసి చిల్కూరి గోపాల్‌రెడ్డి, మాజీ వార్డు సభ్యులు బొక్క ప్రభాకర్‌రెడ్డి, అబ్బగోని మీనాగౌడ్, నాయకులు అస్లాం, శశిబేగం, జహంగీర్, ఫయిమ్, వార్డుఅధికారులు, బిల్‌కలెక్టర్లు, పారిశుద్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.


ఘట్‌కేసర్‌లో చెత్త తొలగిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్, వైఎస్‌చైర్మన్ మాధవరెడ్డి, కౌన్సిలరు

## దళితుల సమస్యలు పరిష్కరించాలని మంత్రికి వినతి


దళితుల సమస్యలు పరిష్కరించాలని మంత్రి మల్లారెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి,రాంపల్లి దళిత నాయకులు

**కీసర,సెప్టెంబరు30,ప్రభాతవార్తః**
దళితుల సమస్యలు పరిష్కరించాలని నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లి గ్రామ దళితులు మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి ఆద్వర్యంలో శనివారం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ త్వరలోనే దళితుల సమస్యలు పరిష్కరిస్తానని హమీ ఇచ్చానన్నారు. దళితుల సమస్యలను పరిష్కరించడంలో ప్రత్యేక చొరవ తీసుకుంటానని తెలిపారు.దళితుల సమస్యల సాధన కోసం తన వంతు సహకారం చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్,మున్సిపల్ పట్టణ అధ్యక్షులు తేళ్ల శ్రీధర్,మాజీ ఎంపిటిసి మీసాల మల్లేష్,నాయకులు మీసాల ఎల్లమయ్య,మంచాల శ్రీనివాస్,బందెల పరమేష్, మీసాల భాస్కర్,మీసాల మల్లేష్,మంచాల నర్సింగ్ రావు, యాదగిరి, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## 3న సేవాలాల్ బంజారా భవన్ నిర్మాణానికి భూమి పూజ

**-మంత్రులు మల్లారెడ్డి, సత్యవతిరాథోడ్‌ల రాక**
**-రాష్ట్ర గిరిజన నాయకులు ఎ.ధన్‌రాజ్‌నాయక్**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబరు 30, ప్రభాతవార్త :** మేడ్చల్ జిల్లాలో సేవాలాల్ బంజారా భవన్ నిర్మాణంకు అక్టోబరు 3వ తేదీన భూమి పూజ జరుగుతుందని రాష్ట్ర గిరిజన నాయకులు ఎ.ధన్‌రాజ్ నాయక్ పేర్కొన్నారు. మేడ్చల్ జిల్లా పరిధిలోని మేడ్చల్ మండలం రావల్‌కోల్ చౌరస్తా వద్ద సేవాలాల్ బంజారా భవన్ నిర్మాణంకు భూమి పూజ జరుగుతుందని ఆయన తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ సుమారు 2కోట్ల రూపాయలతో సేవాలాల్ బంజారా భవన్ నిర్మాణంకు భూమి పూజ (శంకుస్థాపన) చేయటానికి రాష్ట్ర మంత్రులు సిహెచ్ మల్లారెడ్డి, సత్యవతిరాథోడ్‌లు విచ్చేస్తున్నట్లు తెలిపారు. సిఎం కెసిఆర్ 23 జిల్లాల్లో సేవాలాల్ బంజారా భవన్‌ల నిర్మాణంకు శ్రీకారం చుట్టారని అన్నారు. దీనిలో భాగంగానే మేడ్చల్ జిల్లాలోని మేడ్చల్ మండల పరిధిలో సేవాలాల్ బంజారా భవన్ నిర్మాణంకు భూమి పూజలు చేయటం జరుగుతుందని ఆయన తెలిపారు. మేడ్చల్ జిల్లాలోనూ గిరిజనుల ఆత్మగౌరవం కోసం సేవాలాల్ బంజారా భవన్ నిర్మాణంకు 2కోట్ల రూపాయలు మంజూరు చేసినందుకు సిఎం కెసిఆర్‌కు, మంత్రులు మల్లారెడ్డికి, సత్యవత్‌రాథోడ్‌లకు ఎ.ధన్‌రాజ్‌నాయక్ దన్యవాదాలు తెలిపారు. అక్టోబరు 3వ తేదీన సేవాలాల్ బంజారా భవన్ నిర్మాణంకు భూమి పూజ చేయటానికి మంత్రులు మల్లారెడ్డి,సత్యవతిరాథోడ్‌లు, జడ్పీచైర్మన్ ఎం.శరత్ చంద్రారెడ్డి, మరి కొందరు విచ్చేస్తున్నందున జిల్లా, మండలంకు సంబంధించిన ప్రజాప్రతినిధులు, సంబంధిత జిల్లా, మండల అధికారులు, నాయకులు, పాల్గొని విజయవంతం చేయాలని ఎ.ధన్‌రాజ్‌నాయక్ కోరారు.

## అంగన్‌వాడీ, భోజన కార్మికుల డిమాండ్లు పరిష్కరించాలి

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:**
అంగన్‌వాడీ టీచర్లు, పాఠశాల మాధ్యాహ్న భోజన కార్మికుల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కంచాలని మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఘట్‌కేసర్ మండల కార్యాలయం ముందు సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, భోజన కార్మికుల దిక్షా శిభిరంలో శనివారం కాంగ్రెస్ నాయకులు కూర్చొని సంఘీభావం తెలియజేశారు. మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, ఘణాపూర్ సర్పంచ్ బద్దం గోపాల్‌రెడ్డిలు సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడుతూ గత 20 రోజులుగా సమస్యలను పరిష్కరించాలని వారు సమ్మె చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హాయాంలో అంగన్‌వాడీ టీచర్లు, భోజన పథకం కార్మికులకు సమస్యలు లేకుండా తగిన న్యాయం చేశారని, కేంద్రంలోని బిజెపి, రాష్ట్ర బీఆర్ఎస్ సర్కారులు వారి సమ్మెపై స్పందించకుండా నిర్లక్ష్యం చేస్తున్నాయని వారి న్యాయమైన డిమాండ్లు నెరవేర్చేదాకా పోరాటం కొనసాగించాలని కాంగ్రెస్ మద్దతు ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో మండల సిఐటియు కార్యదర్శి ఎన్.సభిత, ఉపసర్పంచ్ వేముల పరమేశ్‌గౌడ్, ఘట్‌కేసర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఉల్లి అంజనేయులు, యూత్ కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, నాయకులు నర్సింగ్‌రావు, పల్లపు రమేశ్, వరికుప్పల వెంకటేశ్, దేవేందర్, గంధం రమేశ్ తదితరులు పాల్గొన్నారు.


ఘట్‌కేసర్ మండల కార్యాలయం ముందు సమ్మె చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు సంఘీభావం తెలుపుతున్న కాంగ్రెస్‌పార్టీ నాయకులు

## బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు


కాంగ్రెస్‌లో చేరుతున్న ప్రజాప్రతినిధులు

**పరిగి సెప్టెంబర్30,ప్రభాతవార్త :**
పేద ప్రజలకు న్యాయ జరగాలంటే కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని పలువురు బిఆర్ఎస్ నేతలు భారీ ఎత్తున కాంగ్రెస్ చేరినట్లు డిసిసి అధ్యక్షుడు రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు.శనివారం దోమ మండల ఎంపిపి పటోల్ల అనుసూజ,జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ బంగ్లా యాదయ్య గౌడ్,బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు పట్లోళ్ల రాఘవేందర్ రెడ్డి,దోమ ఎంపిటిసి బంగ్లా అనిత, బుద్లాపూర్ మాజీ సర్పంచ్ మాధవులు డిసిసి అధ్యక్షుడు రామోహన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటి పథకాలను పేద ప్రజలకు అందిస్తామని అన్నారు.కెసిఆర్ ప్రభుత్వంలాగా దొంగ మాటలు చెప్పి ప్రజలను మోసం చేయమని దుయ్యాబట్టారు.పార్టీలో చేరినవారిలో సర్పంచ్‌లు, ఎంపిటిసిలు,కార్యకర్తలు,నాయకులు,ఉన్నారు.

## 3న నిరుద్యోగ యువతీ,యువకులకు కలెక్టరేట్‌లో 'జాబ్ మేళా'

**-జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం.వై.నిర్మల**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబరు 30, ప్రభాతవార్త :** అక్టోబరు 3వ తేదీన నిరుద్యోగ యువతీ, యువకులకు మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో జాబ్ మేళా జరుగుతుందని మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం.వై.నిర్మల పేర్కొన్నారు. 3వ తేదీన ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 2వరకు జాబ్ మేళా జరుగుతుందని ఆమె తెలిపారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలోని నిరుద్యోగ యువతీ,యువకులకు జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం వారి ఆధ్వర్యంలో జాబ్ మేళా జరుగుతుందని ఆమె తెలిపారు. మేడ్చల్ జిల్లా పరిధిలోని శామీర్‌పేట మండలం, తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని అంతాయిపల్లిలో గల మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని జిల్లా ఉపాధి కల్పన అధికారి కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. రిలయన్స్ జియో హైదరాబాద్ కంపెనీలో 1.జియో డిజిటల్ సెల్స్ స్పెషలిస్ట్, 2.ఇన్‌స్టాలేషన్ ఇంజనీర్. 3.జియో ఫైబర్ అసోసియేట్ పోస్టులకు ఆ కంపెనీ హెచ్ఆర్ ప్రతినిధులచే ఇంటర్వ్యూలు ఉంటాయని అన్నారు. విద్యా ఆర్హత ఎస్ఎస్‌సి, ఇంటర్, ఐటిఐ, డిప్లోమా ఏదైనా డిగ్రీ ఉండవచ్చన్నారు. వేతనం 93కె టు 2.5లక్షలు ఏడాదికి ఉంటుందన్నారు. అయితే ఆసక్తి ఉన్న యువతీ, యువకలు డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.ఎన్ఐసి.జిఓవి.పోర్టల్‌లో రిజిష్టర్ చేసుకుని ఇంట ర్వ్యూలకు హాజరు కావాలని ఆమె సూచించారు. మరిన్ని వివరాలకు 9866465024ను ఫోన్‌లో సంప్రదించవచ్చని జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం.వై.నిర్మల పేర్కొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో బాబు గురుస్వామి మృతి

**శంషాబాద్ సెప్టెంబర్30,ప్రభాతవార్త :** శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని సాతంరాయి గ్రామానికి చెందిన బాబు గురుస్వామి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు.శుక్రవారం శంషాబాద్‌లో వినాయక నిమజ్జనం కార్యక్రమంలో ఉండడంతో ఆ కార్యక్రమంలో పాల్గొని తిరిగి వెళుతూ ఆయన మృత్యువాత పడ్డారు. శుక్రవారం సాయంత్రం సాతంరాయిలోని వినాయకుడి వద్ద జరిగిన లడ్డూ వేలంపాటలో పాల్గొన్నారు.శంషాబాద్ మున్సిపల్ కేంద్రంలో జరిగే వినాయక నిమజ్జన కార్యక్రమానికి ఆయన హాజరైయ్యారు.తిరిగి తన ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళుతూ మల్లికా గార్డెన్ సమీపంలో మరణించారు.ఆయన ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనానికి ఏదైనా గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టిందా లేక అతనిపై ఎవరైనా దాడీ చేశారా అని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.శనివారం ఉస్మానియా ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు.ఆయన పార్థివదేహాన్ని సాతంరాయి నుండి శంషాబాద్ పట్ట ణంలో ఊరేగించి తిరిగి సాతంరాయి గ్రామానికి తీసుకెళ్లి అంత్యక్రియలు నిర్వ హించారు. అంత్యక్రియల్లో పలువురు ప్రముఖులు అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొన్నారు.

## ఆయిల్ ట్యాంక్ పేలి వస్త్ర పరిశ్రమలో మంటలు

**-తృటిలో తప్పిన ప్రమాదం**
**-జాగ్రత్తలు పాటించపోవడంతోనే ప్రమాదం**
**-కంపెనీలో సుమారు 100పైగా కార్మికులు**


మంటలను అదుపు చేస్తున్న అగ్నిమాపక అధికారులు

**ధారూర్ సెప్టెంబర్30,ప్రభాతవార్త :**
మండల పరిధిలోని ధారూర్ స్టేషన్ గ్రామ సమీపంలో చార్వి టెక్స్ ప్రైవేట్ పరిశ్రమంలో ఆయిల్ ట్యాంక్ పేలి అగ్ని ప్రమాదం సంబవించింది.దట్టమైన పొగలతో పరిశ్రమ పరిసరాల్లో మంటలు వ్యాపించాయి.భయాందోళనలతో కార్మికులు బయటకు పరుగులు తీశారు.కట్టెలు కాల్చడానికి పెట్టిన ఆయిల్ ట్యాంక్ ఒక్కసారిగి పేలి భారీగా మంటలు ఎగిసిపడ్డాయి.మంటలు చెలరేగడంతో పరిశ్రమలో దట్టమైన పొగలు కమ్ముకున్నాయి.మంటలు,పొగలతో పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని బయటకు పరుగులు తీశారు.సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది,పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు.ఈ ప్రమాదం జరగడానికి పరిశ్రమ శాఖ వారి సూచనలు నిబంధనలు పాటించకపోవడంతోని ప్రమాదం జరిగినట్లు పలువురు పేర్కొంటున్నారు.ఇంత పెద్ద మొత్తంలో కలప నిలువపై పలువురు సందేహిస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు చర్వి టెక్స్ ప్రైవేట్ వస్త్ర పరిశ్రమలో భవిష్యత్తులో ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు పేర్కొంటున్నారు.

## పోగొట్టుకున్న సెల్‌ఫోన్ రికవరీ

**- సిఈఐఆర్ యాప్‌తో ఈజిఐన మొబైల్ రికవరీ**
**- ఇబ్రహీంపట్నం సిఐ రామకృష్ణ**

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:**
ఇబ్రహీంపట్నంకు చెందిన నాగుల నాగభూషణం సెల్‌ఫోన్ పోగొట్టుకోగా భాదితుడు పోలీసులను ఆశ్రయించాడు.ఈ మేరకు ఇబ్రహీంపట్నం పోలీసులు సిఈఐఆర్ పోర్టల్ ద్వార ఐఎంఈఐ నెంబర్‌తో సెల్‌ఫోన్ కెరళాలో ఉందని గుర్తించి రికవరీ చేసి శనివారం బాధితునికి అందజేశారు.ఈ సెలఫోన్ తోపాటు మరో మూడు ఫోన్లు కూడ రికవరీ చేశారు.పోగొట్టుకున్న సెల్‌ఫోన్ రికవరీకి సిఈఐఆర్ యాప్ ఎంతగానో దోహదపడుతుందని ఇబ్రహీంపట్నం సిఐ రామకృష్ణ అన్నారు.సెల్‌ఫోన్ చోరికి గురైతే వెంటనే పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. రికవరీ చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటామన్నారు.కార్యక్రమంలో ఎస్ఐలు మారయ్య,మైబెల్లి,హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ, దామోదర్,రిసెప్షనిస్ట్ కవిత,కానిస్టేబుల్ కోటేశ్వరరావు,మతిన్ ఉన్నారు.



రికవరీ చేసిన సెల్‌ఫోన్‌ను బాధితునికి అందజేస్తున్న పోలీసులు

## బహిరంగ సభను విజయవంతం చేయండి



**జిల్లెడు చౌదరిగూడ, సెప్టెంబర్ 30,(ప్రభాతవార్త):** దేశ ప్రధాని నరేంద్రమోది సభను విజయవంతం చేయాలని బీజెపి షాద్‌నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీవర్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలో ఆయన కార్యకర్తలతో మాట్లాడారు. అక్టోబర్ 1వ తేదిన పాలమురు ప్రజాగర్జన బహిరంగ సభను మహాబూబ్‌నగర్‌లో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సభకు హాజరవుతున్న ప్రధాని 13500కోట్ల నిధులతో ఆయా అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నటున్ల ఆయన పెర్కొన్నారు. ఈ ప్రజా గర్జన సభకు పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు కమ్మరాజ భూపాలచారి, మండల అధ్యక్షుడు బోయ కుర్మయ్య, కోనెరు శ్రీనివాస్, నర్సింహా, రవీందర్‌రెడ్డి, గోల్ల రాజు, బీమయ్య, లింగం, నవీన్, హారీష్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పచ్చదనం...పరిశుభ్రతతోనే ఆరోగ్యం

**-జీపి మీటింగ్‌లో సర్పంచ్ పాండురంగారెడ్డి**



మేకగూడలో జీపి మీటింగ్‌లో మాట్లాడుతున్న సర్పంచ్ పాండురంగారెడ్డి

**నందిగామ సెప్టెంబర్30,ప్రభాతవార్త :** మొక్కలతో నిండిన పచ్చదనం ...మనం నివసించే ఇంటితో పాటు మన పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే సంపూర్ణ ఆరోగ్యంతో జీవించగల్గుతామని మేకగూడ సర్పంచ్ పాండురంగారెడ్డి అన్నారు. శనివారం నందిగామ మండలం మేకగూడ గ్రామపంచాయతీలో పని చేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది జీతభత్యాల పెంపుపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారూ...మొక్కల సంరక్షణతో పాటు పారిశుధ్య నిర్వాహణ పనులను సమర్థవంతంగా నిర్వహిస్తూ అభివృద్ధికి తోడ్పడుతున్న పంచాయతీ సిబ్బంది సేవలను ప్రశంసించారు.ఈ సమావేశంలో వార్డుమెంబర్లు నిర్మలా దామోదర్ రెడ్డి,చింతల పల్లి దామోదర్ రెడ్డి,సత్యనారాయణ రెడ్డి,చెన్నయ్య, పంచాయతీ కార్యదర్శి నరేష్,కారొబార్ బాల్ రెడ్డి,పాల్గొన్నారు.

## వయస్సులో చిన్న....సామాజిక సేవల్లో మిన్న

**-స్వంత ఖర్చులతో సిసి కెమెరాలు ,వీధిలైట్లు బిగింపు**

**-యువ నాయకుని అభినందిస్తున్న గ్రామస్థులు**



మేకగూడ జెపి దర్గా ముఖ్యకూడలి వద్ద ఏర్పాటు చేస్తున్న బండారి రాజు

**నందిగామ సెప్టెంబర్30,ప్రభాతవార్త :** పిట్టకొంచెం...కూత ఘనమంటే ఇదేనెమో! ఎవరో వసానతరని ఎదో చేస్తారని ఎదురుచూడకుండా తన స్వంత ఖర్చులతో సిసి కెమెరాలు,వీధిలైట్లు ఏర్పాటు చేసి పలువురికి ఆదర్శంగా నిలిచారు. మేకగూడ బండారి రాజు ముదిరాజ్ ,నందిగామ మండలం మేకగూడ గ్రామానికి చెందిన రాజు ముదిరాజ్ వ్యవసాయ పాడి పరిశ్రమ నడుపుతూ సామాజిక సేవ కార్యక్రమాలు చేస్తూ ముందుకు సాగుతున్నారు.మేకగూడ దర్గా రోడ్డు ముఖ్యకూడలి వద్ద రాత్రి వేళలో హైమాస్ట్ లైట్లు గాని,సిసి కెమెరాలు గాని లేవు. ఈ ప్రాంతంలో ఉన్న పరిశ్రమలలో దినసరి పనులు చేస్తూ రాత్రి వేళలో తమ ఇళ్లకు రావాలంటేనే ప్రాణాలు అరచెతిలో పెట్టుకొని అనుక్షణం భయం భయంగా రావాల్సి వస్తుంది.పలుమార్లు మహిళలు, గ్రామస్థులు ఈ ముఖ్యకూడలి వద్ద లైట్లు ,సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని చెప్పిన పట్టించుకున్న పాపాన పోలేదు.మహిళల గోడు విన్న రాజు స్వంత ఖర్చులతో మూడు సిసి కెమెరాలు ,వీధిలైట్లు బిగించి భయాన్ని తోలగించారు.

### మున్సిపల్ భవనం ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యేకు ఆహ్వానం

**-మున్సిపల్ భవనాన్ని ప్రారంభించనున్న మంత్రి కెటిఆర్**



ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న మున్సిపల్ సభ్యులు

**కొత్తూర్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :** కొత్తూర్ పురపాలకలో నూతనంగా ఏర్పాటు చేసిన పురపాలిక భవనాన్ని అక్టోబర్ 5న ప్రారంభించేందుకు మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ రానున్నారని కొత్తూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య దేవేందర్‌యాదవ్ తెలిపారు. ఈనేపథ్యంలో ప్రారంభోత్సవ ఏర్పాట్లను పాలకవర్గ సభ్యులు అధికారులు ముమ్మరం చేశారు. మున్సిపల్ భవన ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి చైర్‌పర్సన్ ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈకార్యక్రమంలో కమిషనర్ వీరేందర్, ఎంపీటీసీ రాజేందర్‌గౌడ్, కౌన్సిలర్లు జయమ్మజనార్ధన్‌చారి, ప్రసన్నలతయాదయ్య, కటిక రాజు తదితరులు ఉన్నారు.

## సేంద్రియ పద్ధతుల్లో కూరగాయాలు పండించాలి

**షాబాద్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :** కూరగాయల విత్తనాలు ఎరువులు లేకుండా సేంద్రియ పద్ధతిలోనే పెంచాలని నాగర్‌కుంట సర్పంచ్ చిర జయమ్మ అన్నారు. శనివారం మండల పరిధిలోని నాగర్‌కుంట గ్రామంలో వెల్స్పన్ పౌండేషన్ ఆధ్వర్యంలో 40మందికి కూరగాయల విత్తనాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... ఎరువులు లేకుండా సేంద్రియ పద్ధతిలో కూరగాయలు పండిస్తే ఆరోగ్యానికి చాలా మంచిదన్నారు. ఈకార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.



నాగర్‌కుంటలో కూరగాయల విత్తనాలను పంపిణీ చేస్తున్న సర్పంచ్

# రైతుల సంక్షేమమే సహకార సంఘం ధ్యేయం : చైర్మన్ సతీష్



రైతులకు చెక్కులు అందజేస్తున్న సతీష్

**శంషాబాద్ సెప్టెంబర్30,ప్రభాతవార్త :** వ్యవసాయదారులకు ఎలాంటి ఇబ్బంది ఉన్న తాము ఆదుకుంటామని మల్కారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు డిసిసిబి డైరెక్టర్ బూరుకుంట సతీష్ పేర్కొన్నారు.శనివారం సహకార సంఘం కార్యాలయం వద్ద జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ...రైతులకు సకాలంలో పంట రుణాలు దీర్ఘకాలిక రుణాలు ఎరువులు విత్తనాలు అందజేయడమే సహకార సంస్థ ధ్యేయమని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అండదండలతో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారికి అండదండగా నిలవడం జరుగుతున్నదని అన్నారు.సహకార సంఘం పరిధిలో నూతనంగా గోడౌన్ నిర్మించినందున ఇకపై పండిన పంటలను సకాలంలో ఖరీదు చేసి అందులో నిల్వ ఉంచడం జరుగుతుందని అన్నారు. ఇకపై పండిన పంటలను సకాలంలో ఖరీదు చేసి అందులో నిల్వ ఉంచడం జరుగుతుందని అన్నారు.18 కోట్ల రూపాయల వార్షిక బడ్జెట్‌ను సర్వసభ్య సమావేశం ఆమోదించింది.లక్ష రూపాయల రుణమాఫీలో భాగంగా రైతులు ముందుగానే రుణాలు చెల్లించిన వారికి తిరిగి వచ్చిన డబ్బులకు సంబంధించిన చెక్కులను పలువురు రైతులకు బూరుకుంట సతీష్ అందజేశారు.త్వరలోనే కార్యాలయాన్ని నూతన భవనంలోనికి మార్చడం జరుగుతుందని రైతులందరూ గమనించాలని సూచించారు.రైతులు తీసుకున్న స్వల్పకాలిక దీర్ఘకాలిక రుణాలను సకాలంలో చెల్లించి తిరిగి నూతన రుణాలను పొందాలని సూచించారు.రైతులు వ్యక్తం చేసిన పలు సందేహాలకు ఆయన సమాధానాలు చెప్పారు.సర్పంచ్ కొత్త మాధవి యాదగిరి రెడ్డి,ఉప సర్పంచ్ లలిత జంగయ్య,సహకార సంఘం డైరెక్టర్లు అయినాల రవికాంత్ రెడినడ,కారుకొండ జంగయ్య,పిండి లక్ష్మి కృష్ణా రెడ్డి, కాసుల బాలరాజ్ గౌడ్,ఈరే కార్ శివాజీ,బుక్క కృష్ణ,బోనగిరి సత్తయ్య,మూడవత్ రెడ్యా నాయక్,సహకార సంఘం కార్యదర్శి పిల్లనగ్ర సురేందర్,నీరటి విక్రం,తదితరులు హాజరయ్యారు.

# చేసిన అభివృద్ధిని ధైర్యంగా చెప్పుకుందాం : ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి



చేసిన అభివృద్ధిని ధైర్యంగా ప్రజలకు చెప్పాలని పార్టీ శ్రేణులకు వివరిస్తున్న జిల్లా బిఆర్ఎస్ ఆధ్యక్షులు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:** నియోజకవర్గ అభివృద్ధికి శక్తివంచన లేకుండ కృషిచేసామని,ఇంటింటికి కెసిఆర్ ప్రభుత్వం సంక్షేమ ఫలాలు అందించిందని జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు,స్థానిక ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు.చేసిన పనులను ప్రజలకు వివరించి వారి ప్రేమను చూరగొనాలని ప్రార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ మేరకు శనివారం ఇబ్రహీంపట్నం క్యాంపు కార్యాలయంలో మండల,మున్సిపాలిటీల అధ్యక్షకార్యదర్శులతో ఆయన ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...యాభై ఏండ్లపాటు దేశాన్ని,రాష్ట్రాన్ని పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు ఒరుగబెట్టింది ఏమీలేదని విమర్శించారు.ఆనాడు ఏమీ చేయలేదు కాని రేపు ఏదో చేస్తామని ప్రజలకు అరచేతిలో వైకుంతం చూపిస్తున్నారని ఎద్దేవచేశారు.గతంలో రోడ్లు,డ్రైనేజి,కరెంటు, మంచినీళ్లు,పట్టణాలు ఎట్లుండేవని ఇప్పుటు ఎట్లున్నాయని ప్రజలకు గుర్తుచేయాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు.కెసిఆర్ ప్రభుత్వంతో పల్లెలు,పట్టణాలు బాగుపడుతున్నాయని,వ్యవస్తలు ఒక్కొక్కటిగా మేరుగు పడుతున్నాయని ఆయన వివరించారు. కాంగ్రెస్,బిజెపిలకు అభివృద్దిపై మాట్లాడటం చాతగాక కెసిఆర్‌ను,తనను తిట్టడమే పనిగాపెట్టుకున్నారని అన్నారు.మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని దీమా వ్యక్తంచేశారు.కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సత్తు వెంకటరమణారెడ్డి,డిసిసిబి వైస్ చైర్మెన్ కొత్తకుర్మ సత్తయ్య,సినియర్ నాయకులు జక్క రాంరెడ్డి,చక్రవర్తి గౌడ్,కళ్లెం ప్రభాకర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు రమేష్ గౌడ్,బుగ్గ రాములు,కిషన్ గౌడ్,చీరాల రమేష్,మున్సిపల్ అధ్యక్షులు కొప్పు జంగయ్య,సిద్దంకి కృష్ణా రెడ్డి,అల్వాల వెంకట్‌రెడ్డి,అమరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో రుణాలను చెల్లించి విండో పురోభివృద్ధికి తోడ్పడండి : విండో చైర్మన్



సమావేశంలో మాట్లాడుతున్న దామోదర్‌రెడ్డి

**కొందుర్గు, సెప్టెంబర్ 30, (ప్రభాతవార్త) :** సింగిల్ విండో నుంచి గతంలో రుణాలు తీసుకున్న రైతులు సకాలంలో చెల్లించి విండో పురోభివృద్ధికి తోడ్పాలని చైర్మన్ చిట్టెం దామోదర్‌రెడ్డి కోరారు. శనివారం స్థానిక సింగిల్ విండో భవనంలో విండో మహాజన సభ చైర్మన్ దామోదర్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సింగిల్ విండోలో ఉమ్మడి మండలాలకు చెందిన 360 మంది రైతులు 2 కోట్ల 5 లక్షల 72 వేలు రుణమాఫీ అయ్యిందన్నారు. గత సంవత్సరం 38 మందికి 2.10 కోట్లు దీర్ఘాకాలిక రుణాలు, స్వల్పకాలిక రుణాలు, లోన్ పున:రుద్దరణ చేసుకొని వారికి కల్సి 7 కోట్లు ఇచ్చామన్నారు. ఈ సంవత్సరం దీర్ఘకాలిక రుణాలు 3 కోట్లు కొత్త వారికి స్వల్పకాలిక రుణాలు సమురు కోటి రుపాయలు ఇవ్వాలని అంచన వేసినట్లు వివరించారు.. గత యాసంగి సీజన్‌లో ఉమ్మడి మండలాల నుంచి 528 మంది రైతుల నఉంచి 78,270 వరి బస్తాలను కొనుగోలు చేసి అందుకు సంబంధించిన 6 కోట్ల 44 లక్షల, 35 వేల డబ్బులను రైతుల ఖాతాలలో జమ చేశామని చెప్పారు. సింగిల్ విండో అభివృద్ధి కోసం పాలక వర్గం సభ్యులు, రైతులందరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ మహాజన సభలో మండల వైస్ ఎంపీపీ రాజేష్‌పటేల్, విండో ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచులు శ్రీధర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, డైరెక్టరులు బంగారు మాణెమ్మ, నారాయణగౌడ్, రెడ్యానాయక్, జబ్బార్, గిర్మి నర్సయ్య, విండో సీఈఓ మైమూద్ శరీఫ్, సిబ్బంది నవీన్ కుమార్, నితిన్‌రెడ్డి, శ్రీనాథ్, ఆశోక్, ఉషన్న, నాయకులు కావలి యాదయ్య, దర్గ రాంచందర్‌రెడ్డి, నర్సింలు, టి.పద్మరెడ్డి, గోపాల్‌రెడ్డి, బంగారు రాములు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ప్రయోజనాలు కాపాడుటలో పిఎసిఎస్ ఎల్లవేళ్ళలా ముందుంటుంది : చైర్మన్ చంద్రశేఖర్



పిఎసిఎస్ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న చంద్రశేఖర్

**కందుకూరు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:** రైతుల ప్రయోజనాలు కాపాడడంలో పిఎసిఎస్ ముందుంటుందని పిఎసిఎస్ చేర్మెన్ డి చంద్రశేఖర్ పేర్కొన్నారు. శనివారం పిఎసిఎస్ సర్వసభ్యసమావేశం కార్యాలయం అవరణలో జరిగింది. ఈ సందర్బంగా చేర్మెన్ అనుమతితో 2022-23 సొసైటీ ప్రగతి నివేదికను కార్యదర్షి యాదగిరిరెడ్డి ప్రవేశపెట్టారు. ఈ సందర్బంగా చేర్మెన్ మాట్లాడుతూ... రైతులకు ఎరువులను అందెబాటులొ ఉంచడం జరుగుతుందని రైతులు పండించిన వరిదాన్యాన్ని కొనుగొలు చేయడం జరుగుతుందని, ప్రభుత్వం అమలు చేస్తున్న రైతురుణమాఫీ రైతులకు అందజేయడం జరుగుతుందన్నారు. రైతుల కు సకాలంలో రుణాలను అందించడం జరుగుతుందన్నారు. సొసైటీ కార్యవర్గం తమ పరిధిలోని గ్రామాలలో రైతులకు సంఘం ద్వారా కావలసిన సేవలను కల్పించడానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. పిఎసిఎస్ ద్వారా అమలు జరుగుతున్న కార్యక్రమాలను రైతులు సధ్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చేర్మెన్ విజయేందర్‌రెడ్డి, సభ్యులుఎస్ శేఖర్‌రెడ్డి, నరసింహ్మా, అంజమ్మ, యశోద, వెంకట్ రాంరెడ్డి, పి అనంద్, చంద్రు, అయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## కందుకూరులో చేప పిల్లలు పంపిణీ

**కందుకూరు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:** కందుకూరు మండలంలో ప్రభుత్వం నుండి సరఫరా జరుగుతున్నచేపపిల్లలను ఎంపిపి జ్యోతిపాందు, జెడ్పిటిసి బొక్క జంగారెడ్డిలు అయా గ్రామాల ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు చేపల పెంపకం ద్వారా అయా వర్గాలను ఉపాది అవకాశాలు పెరుగుతాయని ప్రజలకు అరోగ్య వంతమైన అహరం అందుబాటులో లబిస్తుందని సూచించారు. కేసిఅర్ ప్రభుత్వం చేపట్టినచేప పిల్లల పంపిణీ కార్యక్రమంద్వారా చేపల సంపథ విస్తారంగా పెరిగిందని సూచించారు. ఈ కార్యక్రమంలో అయా గ్రామాల ప్రతినిదులు పాల్గొన్నారు.

### ఒగ్గు కథ కళాకారులను అభినందించిన యాచారం సీఐ, ఎస్ఐలు



ఒగ్గు కథ కళాకారులను అభినందిస్తున్న సిఐ, ఎస్ఐలు

**యాచారం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త** యాచారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో సంగం రాజు వినాయక మండపం వద్ద పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపురం మండలం పెగడపల్లి గ్రామానికి చెందిన ఒగ్గు కథ కళాకారులు కన్నూర్ విజయ్, రవి పటేల్, బండి తిరుపతి యాదవ్, గున్నాల సంపత్‌గౌడ్, చిలకం కుమార్ ముదిరాజ్‌లు శుక్రవారం రాత్రి ఒగ్గు కథ ప్రదర్శనను నిర్వహించారు సంగెం రాజు. ఈ సందర్బంగా యాచారం సీఐ సైదయ్య, ఎస్ఐ వెంకటనారాయణలు కళా ప్రదర్శనను వీక్షించి ఒగ్గు కథ కళాకారులను అభినందించారు. తెలంగాణ ఒగ్గు కథ, సాహిత్యం, ఆచార వ్యవహారాలను విశిష్టతలను వివరించారు. సంస్కృతి సంప్రదాయాలను కాపాడడంలో ఒగ్గు కథ ఎంతో ఉపయోగపడుతుందని, కళాకారులను కాపాడుకోవాల్సిన భాద్యత మనందరిపై ఉందన్నారు. కళా బృందం కళాకారులకు సంగెం రాజు లక్ష రూపాయలను అందజేశారు.

## విద్యార్థులు ర్యాగింగ్, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

**-ఇబ్రహీంపట్నం ప్రిన్సిపల్ సీనియర్ జడ్జి శంకర్ శ్రీదేవి**



విద్యార్థులకు ర్యాగింగ్, డ్రగ్స్‌తో జరిగే నష్టాలపై వివరిస్తున్న ఇబ్రహీంపట్నం ప్రిన్సిపల్ సీనియర్ జడ్జి శంకర్ శ్రీదేవి

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:** విద్యార్థులు ర్యాగింగ్, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని ఇబ్రహీంపట్నం ప్రెన్సిపల్ సీనియర్ జడ్జి శంకర్ శ్రీదేవి సూచించారు.మండల పరిధిలోని గురునానక్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం యాంటీ ర్యాగింగ్, డ్రగ్స్ అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ విద్యార్థులు ర్యాగింగ్‌కు పాల్గొనడంవలన చాలా నష్టపోతారన్నారు.జీవితంలో విద్యార్థి దశ చాలా విలువైనది దానిని సక్రమ మార్గంలొ నడుచుకుంటూ ఉన్నత చదువు అభ్యసించి మంచి స్థాయికి చేరుకోవాలన్నారు.డ్రగ్స్ తీసుకున్న కలిగి ఉన్న చట్టరిత్య కఠినమైన శిక్షలకు గురికావాల్సి వస్తొందన్నారు.అదేవిదంగా వివిధ చట్టాల గురించి ట్రిబ్యునల్,జిల్లా,హై కోర్టు,సుప్రీమ్ కోర్టులల్లో ఏవిదంగా అప్పీల్ చేయాలనేది విద్యార్థులకు వివరించారు.జిఎన్ఐటిసి ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ...యాంటి ర్యాగింగ్ చట్టాలు,తమ కళాశాల గైడ్‌లైన్స్ గురించి వివరించారు.కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అడిషనల్ సివిల్ జడ్జి కె.నాగరాజు,సీనియర్ అడ్వకేట్ రవి,కళాశాల డైరక్టర్ వెంకట్‌రావు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పోచారం మున్సిపల్‌లో పలు అభివృద్ధి పనులకు నిధులు కేటాయింపు: చైర్మన్




పోచారం మున్సిపల్ కౌన్సిల్ సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడుతున్న చైర్మన్ బి. కొండల్ రెడ్డి.

**ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:** పోచారం మున్సిపల్‌లో ఒక కోటీ ఐదు లక్షల రూపాయలతో పలు అభివృద్ధి పనులు చేపట్టేందుకు కౌన్సిల్ ఏకగ్రీవ తీర్మానం చేసినట్లు చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి తెలిపారు. పోచారం మున్సిపల్ కౌన్సిల్ సర్వసభ్య సమావేశం చైర్మన్ బి. కొండల్ రెడ్డి అధ్యక్షతన శనివారం జరిగింది. మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో భూగర్భడ్రైనేజి నిర్మాణ పనులు, సీసీ రోడ్డు నిర్మాణం, నారపల్లిలో వీధి కుక్కల నియంత్రణ భవనం, బతుకమ్మ పండుగ ఏర్పాట్లు, ఎల్ఐజీ కాలనీలో ప్రైమరీ హెల్త్ సెంటర్ భవన నిర్మాణం వంటి తదితర అభివృద్ధి పనులు చేపట్టేందుకు మున్సిపల్ బడ్జెట్‌కు అనుగుణంగా ఒక కోటీ ఐదు లక్షల రూపాయల నిధులతో అంచనా బడ్జెట్ రూపొందించగా కౌన్సిల్ సమావేశం ఆమోదం తెలిపినట్లు చైర్మన్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో కమిషనర్ పి. వేమన రెడ్డి, సభ్యులు జి. మహేశ్ కురుమ, నర్రీ ధనలక్ష్మి, చింతల రాజశేఖర్, సింగిరెడ్డి సాయిరెడ్డి, బి. వెంకటేశ్ గౌడ్, ఎం. బాల్‌రెడ్డి, ఎన్. లక్ష్మి, ఎస్. లత, ఎస్, రవీందర్, ఎ. సరిత, సుధాలక్ష్మి, బి. మమతరాణి, కోఆప్షన్ సభ్యుడు ఎం.డీ. అక్రం అలీ, ఏ.ఈ. నరేశ్ పాల్గొన్నారు.

## సహకార సంఘం రుణాలను సద్వినియోగం చేసుకోండి

**-చైర్మన్ గంప వెంకటేశ్‌గుప్త**



సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ గంప వెంకటేశ్‌గుప్త

**ఆమనగల్లు, సెప్టెంబర్30, ప్రభాతవార్త:** పిఏసీఎస్ ద్వారా రైతులకు అన్ని రకాటల రుణాలను అందిస్తున్నట్లు పిఏసీఎస్ చైర్మన్ గంప వెంకటేశ్‌గుప్త తెలిపారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి రుణాలు అందించేందుకు కృషి చేస్తున్నామని ఆయన వివరించారు. శనివారం ఆమనగల్లు పట్టణంలోని సహకార సంఘ పాలకవర్గం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశానికి చైర్మన్ గంప వెంకటేశ్‌గుప్తతోపాటు పాలకవర్గ సభ్యులు హాజరైనారు. ఈమేరకు చైర్మన్ మాట్లాడుతూ గతంలో రుణాలు పొందడానికి రైతులు ఇబ్బందులు పడేవారని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవడంతో నేడు సులువుగా రుణాలు పొందుతున్నారన్నారు. అందుకు రైతులకు సహకార సంఘాల సేవలపై అవగాహన కల్పించామని చెప్పారు. రుణమాఫి లబ్ది పొందిన రైతులు తిరిగి రుణాలు పొందడానికి దరఖాస్తు చేసుకోవాలని గంప వెంకటేశ్‌గుప్త కోరారు. కార్యక్రమంలో డైరెక్టర్లు జోగు వీరయ్య, అరుణమ్మ, అంతిరెడ్డి, చేగూరి వెంకటేశ్, శ్రీపాల్, సేవ్యనాయక్, బెల్లి వెంకటేశ్, డోల్యానాయక్, జంగమ్మ, సీఈఓ దేవేందర్, అల్లాజీ తదితరులు ఉన్నారు.

### చేవెళ్ల పిఎసిఎస్ డైరెక్టర్ నత్తి క్రిష్ణారెడ్డి రాజీనామా



చేవెళ్ల సహకార సంఘం కార్యదర్శి వెంకటయ్యకు రాజీనామా లేఖను అందజేస్తున్న చేవెళ్ల పిఎసిఎస్ డైరెక్టర్ నత్తి క్రిష్ణారెడ్డి

**చేవెళ్ళ, సెప్టెంబరు 30, ప్రభాతవార్త** చేవెళ్ల సహకార సంఘం డైరెక్టర్ నత్తి క్రిష్ణారెడ్డి తన డైరెక్టర్ పదవికి రాజినామా చేశారు. శనివారం చేవెళ్ల సహకార సంఘం కార్యదర్శి వెంకటయ్యకు తన రాజీనామా లేఖను అందజేశారు. గత నాలుగు సంవత్సరాలుగా చేవెళ్ల సహకార సంఘం డైరెక్టర్‌గా కొనసాగుతున్నానని, వ్యక్తి గత కారణాలతో తన డైరెక్టర్ పదవి నుండి తప్పుకుంటున్నామని పెర్కొన్నారు.తన రాజనామాను అమోదించాలని చేవెళ్ల సహకార సంఘం డైరెక్టర్ నత్తి క్రిష్ణారెడ్డి కోరారు.

### పాలమూరు ప్రజాగర్జనకు తరలివెళ్లాలి

**కొందుర్గు, సెప్టెంబర్ 30, (ప్రభాతవార్త) :** పాలమూరు జిల్లా భూత్‌పూర్ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న పాలమూరు ప్రజా గర్జనకు మండలం నుంచి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేద్దామని బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు కోమరబండ శ్రీశైలం మండల ప్రజలను కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ... ఆదివారం జరిగే ప్రజా గర్జన సభకు భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడీ పాల్గొని పలు అభివృద్ధి పనులకు అక్కడి నుంచి ప్రారంభించి అనంతరం జరిగే బహిరంగ సభలో ప్రసంగిస్తారని ఆయన తెలిపారు. మండలంలోని ప్రతి గ్రామం నుంచి ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## పురపాలకలో ఘనంగా వినాయక నిమజ్జనం

**-వినాయక లడ్డును రూ.47వేలకు దక్కించుకున్న శేఖర్**



వినాయక లడ్డు దక్కించుకున్న శేఖర్

**కొత్తూర్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :** కొత్తూర్ మున్సిపాలిటీ 6వ వార్డు భవాని నగర్ కాలనీలో ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపంలో నవరాత్రులు ఘనంగా పూజలు నిర్వహించిన గణపతి యొక్క లడ్డూ వేలం పాటలో కొత్తూర్ పురపాలకకు చెందిన మెడికల్ షాప్ శేఖర్ రూ.47వేలకు లడ్డును దక్కించుకున్నారు. గణపతి లడ్డును 6వ వార్డు కౌన్సిలర్ వీరమోని హేమదేవేందర్ ముదిరాజ్ చేతుల మీదుగా అందజశారు. అనంతరం దేవేందర్‌ముదిరాజ్ మాట్లాడుతూ.... ఆపదలను తీర్చే గణపయ్యకు మొదటి పూజ చేయడం మన హిందూ సంప్రదాయం, వినాయక చవితి సందర్భంగా నవరాత్రులు గణపతికి నియమనిష్టాలతో పూజలు చేసి గణపతి నిమజ్జనం చేసే రోజు ఆయనకు నైవేద్యంగా పెట్టిన లడ్డు ప్రసాదం తీసుకోవడానికి కాలనీవాసులు ఎంతో ఉత్సాహంగా లడ్డు వేలం పాటలో పాల్గొన్నారు. ఈ వేలంపాటలో కొత్తూర్ పురపాలకకు చెందిన మెడికల్ షాప్ శేఖర్ రూ.47వేలకు సొంతం చేసుకున్నారు. ఈకార్యక్రమంలో బ్యాంకు సురేష్, వేణుగోపాల్, మల్లేష్, ఎండీ జమీల్, యూత్ సభ్యులు పి.శివ, ఎం.శ్రీను, నరసింహముదిరాజ్, అవినాష్, ఇమ్రాన్, నాని, సాయి, రఘు, చిన్న, ఇమ్రాన్, మిథున్, హర్ష, కార్తీక్, రితేష్, కాలనీవాసులు తదితరులు ఉన్నారు.

### ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి



ఎండి ఉమర్ దంపతులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

**షాబాద్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :** ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి అని మండల విద్యాధికారి శంకర్‌రాథోడ్ అన్నారు. మండల పరిధిలోని తాళ్లపల్లి ప్రభుత్వ పాఠశాలలో కార్యాలయం అటెండర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎండీ ఉమర్ పదవి విరమణ కావడంతో ఆయన దంపతులను శనివారం ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి అని, ఎంతో కాలంగా పాఠశాలలో విధులు నిర్వహించిన ఉమర్‌ను ఉపాధ్యాయులు అభినందించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ పెంటయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

### క్యాన్సర్ వ్యాధితో యువ క్రీడాకారుడు మృతి

**-సంతాపం వ్యక్తం చేసిన రాజకీయ ప్రముఖులు**

**నందిగామ సెప్టెంబర్30,ప్రభాతవార్త :** నందిగామ మండలం మేకగూడ గ్రామపంచాయతీ పరిధిలోని ధర్మాతండాకు చెందిన యువక్రీడాకారుడు ముడావత్ నారాయణ నాయక్ (30) శుక్రవారం రాత్రి క్యాన్సర్ వ్యాధితో మృతి చెందారు.బీఎస్సీ డిగ్రీ పూర్తైన నారాయణ నాయక్ కొన్నాళ్లు నాట్కో పరిశ్రమలో పనిచేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.క్రికెట్ ఆటలో మంచి పట్టున్న నారాయణ నాయక్ మేకగూడలో యువక్రీడా కారులను సమైఖ్య పరిచి ఎంపిఎల్ పేరుతో క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించి మంచి పేరు సంపాదించుకున్నట్లు మంచి భవిష్యత్ ఉన్న నారాయణ్ నాయక్ ఆకాల మృతి పట్ల ఈ ప్రాంత ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు.నారాయణ నాయక్ మృతి పట్ల బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నోముల పద్మారెడ్డి,ఎంపిటిసి రాజు నాయక్,వార్డు సభ్యులు సూక్యానాయక్,మండల రైతు సంఘం నాయకుడు మేకం రాజు,కృష్ణ,ఎండి నజీర్‌తో పాటు ఆయా పార్టీల నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు.నారాయణ నాయక్ మృతితో ధర్మాతండాలో తీవ్ర విచారం నెలకొంది.

## ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు



ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

**బొంరాస్‌పేట్, సెప్టెంబర్30, ప్రభాతవార్త :** ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి సమక్షంలో బొంరాస్‌పేట్ మండలం బోట్లోనితాండ గ్రామపంచాయతీ పరిధిలోని పూర్యనాయక్ తాండలోకాంగ్రెస్‌పార్టీ, ఇతరపార్టీలకు చెందిన ముఖ్యనాయకులు 150 మంది బిఆర్ఎస్‌పార్టీలో చేరారు. పార్టీ కండువాలు కప్పి ఎమ్మెల్యే వారిని పార్టీలోకి ఆహ్వానించారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు, రైతులకు సాగునీరు వంటి వాటితో అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. సంక్షేమ పథకాలతోపాటు జరుగుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. వార్డు సభ్యులు విఠల్‌నాయక్, విశాల్, రాజు, రవి, చందర్, పూన్‌సింగ్, అనిల్, నరేష్, బుగ్యా, గమిలిబాయి, మనిబాయి, బుజ్జిబాయి, హరినాయక్, లక్ష్మణ్, శంకర్, రవి, రాజు, మోహన్, వినోద్ తదితరులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు యాదగిరి, జడ్‌పిటీసి చౌహాన్ అరుణదేష, పిఎసిఎస్ ఛైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, మాజీవైస్‌ఎంపిపి నారాయణ రెడ్డి, ఎంపిటీసి తిరుపతయ్య, శ్రావణ్‌గౌడ్, రమణరెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పనులను పరిశీలించిన అధికారులు



ఉపాధిమామీ పనులను పరిశీలిస్తున్న అధికారులు

**మర్పల్లి సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :** మర్పల్లి మండలంలోని కొత్లాపూర్ దార్గులపల్లి గ్రామాల్లో శనివారం నాడు సెంట్రల్ టీమ్ ఉపాధిహామీ పనులను పరశీలించారని ఎపీఒ అంజిరెడ్డి తెలిపారు కూలీల ఇంటికి వేల్లి వారి కుటుంబాలను డ్రోన్ కెమెరాల ద్వారా షూటింగ్ తీశారు వారి ఆర్థి పరిస్థితులను పథకం వలన లబ్ది పొందుతున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు సెంట్రల్ టీమ్ నుండి వచ్చిన హెడ్ అనుపం శ్రీవాస్తవ కమిషనర్ కార్యలయం నుండి వచ్చిన కృష్ణమూర్తి సెంట్రల్ టీమ్‌నుండి వచ్చిన కెమెరా మ్యాన్ రబికుమార్ ఎంపీడీవో రాజ్‌మల్లయ్య తదితరులు ఉపాధిపనులను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు అనంతరం వారు మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు.

## సబ్బండ వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

**-మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పెండ్యాల ప్రవీణ్ కుమార్**



తింసాన్‌పల్లిలో గ్రామ కమీటిని ఎన్నుకున్న నాయకులు

**పెద్దేముల్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** సబ్బండ వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యమని మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పెండ్యాల ప్రవీన్ కుమార్ గుప్తా అన్నారు. శనివారం సీనియర్ నాయకులు న్యాయవాది ఎల్లారెడ్డితో కలిసి పెద్దేముల్ మండలం తింసాన్‌పల్లి గ్రామ కమిటి అధ్యక్షుడిగా యండి. అనిఫ్, ఉపాధ్యక్షులుగా బోయిని రవి, ప్రధానకార్యర్శిగా బి. నగేష్, కార్యదర్శిగా జైపాల్‌రెడ్డి, బూత్ కమీటి సభ్యులుగా జి. విజయకుమార్, బి. చంద్రమౌళి, బి. అశోక్, రాములును ఎన్నుకున్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ హయంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని గుర్తుచేశారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ ఎంతో కృషి చేసిందని అన్నారు. కేసిఆర్ సర్కార్‌పై ప్రజలు విసుగుచెందారని, రానున్నది ఇందిరమ్మ రాజ్యమేనని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆనందచారీ తదితరులు పాల్గొన్నారు.

## లీకేజైన పైపులైను మరమ్మతులు చేపట్టిన అధికారులు

( వార్త ప్రభావం )



ఖానాపూర్‌లో పైపులైను మరమ్మత్తులు చేపట్టిన అధికారులు

**పెద్దేముల్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** లీకేజైన పైపులైనుకు అధికారులు మరమ్మత్తులు చేపట్టారు. శనివారం వార్త పత్రికలో ప్రచురితమైన ఖానాపూర్‌లో పైపులైను లీకేజితో కలుషితమవుతున్న తాగునీరు అనే శీర్షికకు అధికారులు స్పందించారు. మండల అభివృద్ది అధికారి లక్ష్మయ్య, ఇంచార్జ్ యంపిఓ రమేష్, సర్పంచ్ నర్సిములు, పంచాయతీ కార్యదర్శి యశ్వంత్ కలిసి లీకేజైన పైపులైను పనుల మరమ్మత్తులు చేపట్టారు. గత రెండు నెలల నుంచి నెలకొన్న సమస్యను అధికారులు పరిష్కరించడంతో గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రతి ఒక్కరూ భక్తిమార్గంలో నడవాలి : ఎమ్మెల్యే



సత్యనారాయణస్వామి వ్రతంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**కడ్తాల్, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :** కడ్తాల్ మండలం అన్మాస్‌పల్లి గ్రామ సమీపంలో శ్రీ వీరాంజనేయస్వామి ఆలయంలో శనివారం బిఆర్ఎస్ నాయకులు నేనావత్ బిక్కునాయక్ చిత్ర, దంపతుల ఆధ్వర్యంలో శ్రీ ఆంజనేయస్వామికి క్షీరాభిషేకం నిర్వహించి హోమం, సత్యనారాయణస్వామి వ్రతం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్, జడ్పీటిసి జర్పుల దశరథ్‌నాయక్, అనురాధ పత్యనాయక్, సింగిల్‌విండో ఛైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, పిసిసి సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్, వైస్ ఎంపిపి బావండ్లపల్లి ఆనంద్, సర్పంచ్ గూడూరు లక్ష్మి నరసింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పరమేష్, రైతు సమన్వయ కన్వీనర్ జోగు వీరయ్య లాయక్ అలీ, గణేష్‌గౌడ్, వినోద్, నరసింహ, రమేష్ లక్పతినాయక్, బాల్‌రాజ్, రామచంద్రయ్య, టిక్ లాల్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఇటీవల నేనావ్ రాఘవ ఎంబిబిఎస్ సీటు సాధించినందుకు ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, జడ్పీటిసి దశరథ్ నాయక్ సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# యాలాల సొసైటీ పరిధిలో రూ.2.24 కోట్ల రుణ మాఫీ

**-అసైన్డ్ భూముల రైతులను ఆదుకొంటాం**
**-తక్కువ వడ్డీకే బంగారంపై రుణాలు**
**-సర్వసభ్య సమావేశంలో చైర్మన్ గుర్రాల సురేందర్‌రెడ్డి**



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ సురేందర్‌రెడ్డి

**యాలాల సెప్టెంబరు 30, ప్రభాతవార్త :** యాలాల ప్రాథమిక సహాకర సంఘం పరిధిలో ప్రభుత్వం రూ. 2.24కోట్ల పంట రుణాలను మాఫీ చేసిందనియాలాల పిఎసిఎస్ చైర్మన్ గుర్రాల సురేందర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం చైర్మన్ సురేందర్ రెడ్డి అధ్యక్షతన యాలాల మండల పిఎసిఎస్ సర్వసభ్యసమావేశం జరిగింది. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిరుపేదలకు ఇచ్చిన అసైన్డ్ భూములకు పంట రుణాలు మాఫీ అయిన ప్పటికీకొత్తగా పంట రుణాలు ఇవ్వడం లేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తమ సొసైటీ పరిధిలో అసైన్డ్ భూములకు పంట రుణాలను అందించేలాతీర్మాణం చేసి ఉన్నతాధికారులకు పంపిస్తామన్నారు. సొసైటీలో అసైన్డ్ రైతులను ఆదుకునేందుకు ముందుంటామని ఆయన భరోసా ఇచ్చారు. సొసైటీలోబంగారు తాకట్టు రుణాలు అతి తక్కువ వడ్డీకే అందిస్తున్నామని లబ్దిదరులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కేవలం 80 పైసల వడ్డీకేబంగారంపై రుణాలు అందిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. పాలక వర్గం సహాయ సహకారాలతో సొసైటీని మరింత పటిష్టం చేస్తానని అన్నారు. గతంలోనాబార్డు కింద సొసైటీకి రూ. 3 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. ఈ నిధులతో గోదం, రైస్ మిల్ల నిర్మాణాలు చేపడుతున్నామన్నారు. త్వరలో పనులు పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తెస్తామని సురేందర్ చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో యాలాల మాజీ జడ్పీటిసి సిద్రాల శ్రీనివాస్, డైరెక్టర్లు శ్రీనివాస్‌రెడ్డి, సంగారెడ్డి, వివిధ గ్రామాల రైతులు, సిఇఒ వేణు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వాడి వేడిగా సాగిన మర్పల్లి సర్వసభ్య సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న జడ్పిపిటీసి మదుకర్

**మర్పల్లి సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :** మండల సర్వసభ్య సమావేశం వైస్ ఎంపీపీ మోహన్‌రెడ్డి అధ్యక్షతన శనివారం నాడు జరిగింది ఈసమావేశంలో జడ్పిటీసికి నాలుగు కోట్ల నిధువచ్చిన తనకు ఇవ్వలే ఎంపిటీసి బాల్‌రెడ్డి అనగా తనకు వచ్చింది కోటి80 లక్షలని వాటిని అన్ని గ్రామాలకు ఇచ్చామని జడ్పిటీసి మదుకర్ తెలిపారు. నిధుల విషయమై ఇద్దరి మద్య వాడివేడిగ వాదోపవాదాలు జరిగాయి మండలంలోని నిధుల వివరాలు ఇవ్వాలని ఎంపిడీఒ అధికారులను జడ్పిటీసి కోరారు సిరిపూరం గ్రామంలో మీటర్లు లేకుండా విద్యుత్ మిల్లులు కొడుతున్నారని దానితో తము నషపోతున్నామని వెంటనే విద్యుత్ మీటర్లు మిగించాలని సర్పంచ్ మల్లయ్య ఎఇని కోరారు లూజు వైరింగ్ సమస్యలు అదికంగా ఉన్నాయని ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకోవడంలేదని విద్యుత్ షాక్‌తో మనుషులు పశువుల ప్రాణాలు పోతున్నాయని పంచలింగాల్ సర్పంచ్ సురేందర్‌రెడ్డి దరంసింగ్ భుచన్‌పల్లి ఎంపిటీసీలు తెలిపారు మర్పల్లిలో ఇటీవల కురిసిన వడగండ్ల వానకు పటలునష్టపోయిన 1854 మంది రైతులకు 2కోట్ల రుపాయలు రైతుల అకౌంట్లలో జమచేయడం జరిగిందని అగ్రికల్చర్‌ఎవో వివరించారు నిజంగా పటలు నష్టపోయిన కారికి కాకుండా హోరువులు కానివారికి పరిహారం మంజూరిచేసి అగ్రికల్చర్ ఉద్యోగి ఒక్కరు రైతుల నుండి సగంసగం వసూలు చేస్తున్నారని వారిపై చేర్యలు తీసుకోవాలని జడ్పిటీసి ఏవో కోరారు మరికోందరికి రెండో కిడతలో వస్తాయని ఏవో తెలిపారు మండలంలో 6126 మందిరైతుకు రుణమాఫి జరిగిందని మరో 3000వేల మంది రైతులకు రావలసి ఉందని కుటుంబంలోఇద్దరికీ రుణం ఉంటే అలాంటి వాటి పరిశీలిస్తున్నారని త్వరలో వారికికుడా రుణమాఫీ జరుగుతుందని ఏవో వసంత తెలిపారు ఎంపీడీఓ కార్యాలయంలో నిధుల వివరాలు అధికారులు తెలుపడం లేదని షాపింగ్ కాంప్లెక్స్ కిరాయి నిధులు ఏమయ్యాయని సంవత్సరాల తరబడి కాంప్లెక్స్‌లు కొందరికే ఉంటాయా అని వైస్ ఎంపీపీ మోహన్‌రెడ్డి అన్నారు. ఈసమావేశంలో సోయల్ తహల్దార్ గణేష్ కృష్ణారావు ఎంపిఓ మహేష్ వివిద శాఖల అధికారులు సర్పంచ్‌లు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# జిల్లా ఆసుపత్రిలో దారుణం .!

**- వార్డుబాయ్‌పై పిడిగుద్దులతో దాడి**
**- విధులు బహిష్కరించి ఆందోళనకు దిగిన సిబ్బంది**
**- దాడికి పాల్పడిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలంటూ పోలీసులకు ఫిర్యాదు**



విధులు బహిష్కరించి ఆందోళనకు దిగిన సిబ్బంది.



దాడిలో గాయపడిన వార్డుబాయి

**తాండూరు, సెప్టెంబరు 29, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా తాండూరులోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో దారుణం చోటు చేసుకుంది. చికిత్స కోసం వచ్చిన రోగి బందువు శుక్రవారం రాత్రి ఆసుపత్రిలో పనిచేస్తున్న వార్డుబాయిపై విచక్షణా రహితంగా దాడికి పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న తోటి సిబ్బంది, వైద్యులు శనివారం విధులు బహిష్కరించి ఆందోళనకు దిగారు. ఇందుకు సబంబందించిన వివరాలు.. వికారాబాద్ జిల్లా కోట్‌పల్లి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన సుశీలమ్మ(65), అనారోగ్యానికి గురికావడంతో శనివారం ఆమెను తాండూరులోని జిల్లా ఆసుపత్రికి తీసుకువచ్చారు. వృద్ధురాలుతో పాటు ఆమె మనుమడు మల్లేష్ కూడ ఆస్పత్రికి వచ్చారు. పరీక్షించిన వైద్యులు చికిత్స నిమిత్తం ఆమెను మొదటి అంతస్తులోని వార్డుకు తరలించారు. శుక్రవారం రాత్రి విధుల్లో ఉన్న వార్డుబాయి జహంగీర్ సుశీలమ్మకు ఆక్సీజన్ అందించేందకు వార్డులోకి వచ్చారు. ఈ క్రమంలో మద్యం మత్తులో ఉన్న సుశీలమ్మ మనుమడు వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారంటూ వార్డుబాయితో వాదనకు దిగాడు. ఇంతలో ఆసుపత్రి సెక్యూరిటీ సిబ్బంది కూడ వార్డులోకి వెళ్లి నచ్చచెప్పే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో వృద్ధురాలి మనుమడు వార్డుబాయి జహంగీర్‌ను పిడిగుద్దులతో దాడికి పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న తోటి సిబ్బంది, వైద్యులు శనివారం విధులు బహిష్కరించి ఆందోళనకు దిగారు.

దాడికి పాల్పడిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని, వైద్యులకు, వైద్య సిబ్బందికి రక్షణగా పోలీసు అవుట్ పోస్టును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశా రు. అనంతరం పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# ఆడపిల్లలను అదుకునేందుకే కళ్యాణ లక్ష్మీ : ఎమ్మెల్యే కాలే యాదయ్య



చేవెళ్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కళ్యాణ లక్ష్మీ, షాదిముబారక్ చెక్కులను అందజేస్తున్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

**చేవెళ్ళ, సెప్టెంబరు 30, ప్రభాతవార్త** పేదింటి అడపిల్లలను అదుకునేందుకు ప్రభుత్వం కళ్యాణ లక్ష్మీ పథకంను ప్రవేశపెట్టిందని చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య వెల్లడించారు. శనివారం చేవెళ్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చేవెళ్ల మండలంలోని 53 మంది లబ్దిదారులకు 53 లక్షల 848 రూపాయల కళ్యాణ లక్ష్మీ, షాదిముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్బంగా చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ అడపిల్లల తల్లిదండ్రులను అదుకునేందుకు మాత్రమే ప్రభుత్వం పథకంను ప్రవేశపెట్టిందన్నారు. పేదింటి అడపిల్లలకు భారం కాకుండా ఉండేందుకు ప్రభుత్వం చేయుతనిస్తుందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు పేదలకు అండగా ఉంటున్నాయన్నారు. మహిళలకు అంగన్‌వాడిల ద్వారా పాలు, గుడ్లు, మంచి భోజనం, గర్బిణిలకు పోషకాహర రూపంలో అందజేస్తున్నామన్నారు. ప్రసవ సమయంలో ప్రభుత్వాసుపత్రిలో ప్రవసం చేసుకున్న మహిళలకు 12 వేయిల రూపాయలను కెసిఆర్ కిట్‌ను అందజేస్తున్నామన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలు నేరుగా లబ్దిదారులకు అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో తహాసిల్దార్ క్రిష్ణయ్య, చేవెళ్ల ఎంపిపి మల్గారి విజయలక్ష్మీ, జడ్‌పిటిసి మర్పల్లి మాలతీ, వైస్ చైర్మన్ శివప్రసాద్, మల్కాపూర్ ఎంపిటిసి బక్కరెడ్డి రవీందర్‌రెడ్డి, సర్పంచులు జాంగీర్, వెంకటేశంగుప్తా, శైలజ, లావణ్యశంకర్, మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రబాకర్, నాయకులు మోసీన్, నరేందర్‌గౌడ్, రవీందర్, అబ్దుల్ ఘనీ, సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తాం

**-టిపిసిసి సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్**

**కడ్తాల్, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని కడ్తాల్ కాంగ్రెస్ పార్టీ, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కడ్తాల్ మండల పరిధిలోని 100 పడకల ఆసుపత్రి, జూనియర్ కళాశాల ఏర్పాటుకై రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ నూతన మండలంగా కడ్తాల్ ఏర్పాటై ఏడు సంవత్సరాలు పూర్తయిన ఇంతవరకు కడ్తాల్ మండల కేంద్రంలో నూతనంగా ఒక్క కార్యాలయం కూడా ఏర్పాటు చేయకుండా కాలయాపన చేశారని ప్రభుత్వాన్ని, స్థానిక ఎమ్మెల్యేను స్థానిక బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులను విమర్శించారు. మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. రాత్రిపూట ఆరోగ్య సమస్యలు తలెత్తితే కడ్తాల్‌లో ఉన్న ఆసుపత్రిలో 9 గం. లకే బందు చేస్తున్నారని ఆ సమయంలో ఎక్కడికి వెళ్లాలో తెలియక సిటీ వెళ్లేసరికి తీవ్ర అనారోగ్యానికి పాల్పడుతున్నారని అన్నారు. అలాగే పదవ తరగతి పూర్తయిన తర్వాత ప్రభుత్వ కళాశాల లేక హైదరాబాద్‌లో చదవాలంటే లక్షల్లో ఖర్చు అవుతుందని విద్యార్థులు చదువులు మధ్యలో ఆపేస్తున్నారని అన్నారు. గత పది సంవత్సరాలుగా ఎన్నికలలో ప్రకటించిన ఒక్క హామీని నెరవేర్చకుండా ప్రజా సమస్యలను పట్టించుకోకుండా ప్రజలకు అన్యాయం చేశారన్నారు. కార్యక్రమంలో పిసిసి కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్‌గౌడ్, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆసిఫ్ అలీ, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటేష్, కో ఆప్షన్ సభ్యులు జాంగీర్‌బాబా, ఎస్సీ సెల్, మైనార్టీ సెల్ అశోక్, ఎక్బాల్ పాషా, రాంచందర్‌నాయక్, మాలె మల్లేష్, అజ్గార్ అలీ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు హీరాసింగ్, టౌన్ అధ్య క్షుడు భానుకిరణ్, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు కాయమ రాజేష్, బోసు రవి, తులసిరాం, రాజేందర్, రమేష్, పాండు, ప్రవీణ్, వంశి, చందు, రామకృష్ణ, బాలకృష్ణ, రంగా, శ్రీను, ఇద్రిస్, విజయ్‌రాథోడ్, సురేష్, నర్సింహా, మహేష్, శ్రీకాంత్, సేవ్యా, మల్లేష్, సత్యం, గణేష్ పాల్గొన్నారు.



రిలే నిరాహార దీక్షలో టిపిసిసి సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్

## పండగల సాయన్న విగ్రహ ఆవిష్కరణను జయప్రదం చేయాలి

**-ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సావిత్రి పండరినాథ్**

**దౌల్తాబాద్, సెప్టెంబరు 30 ప్రభాతవార్తః** పరిగిలో ఆదివారం జరిగే ముదిరాజ్ పౌరుష పతాక, తెలుగోల్ల వీరుడు, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి దొరల గడీలను బద్దలు కొట్టి పేదల కడుపులు నింపిన తెలంగాణ రాబిన్‌హుడ్ పండగల సాయన్న విగ్రహ ఆవిష్కరణను జయప్రదయం చేయాలని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సావిత్రి పండ రినాథ్ పిలుపునిచ్చారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లా డుతూ పరిగి పట్టణంలో ఆదివారం జరిగే విగ్రహ ఆవిష్కరణకు నియోజకవర్గంలోని యువకులు, మహిళలు ప్రతీ ఒక్కరూ అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు. కార్యక్రమానికి ముదిరాజ్ మహాసభ జాతీయ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్, ఎమ్మెల్యే ఈటెల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ తదితరులు హాజరు కానున్నట్లు తెలిపారు. విగ్రహ ఆవిష్కరణ కాసాని వీరేశ్ ఆధ్వర్యంలో జరుగుతుందని తెలిపారు.

## మంత్రి తన సొంత నిధులతో నాగారం మున్సిపల్ అభివృద్ధి



రాంపల్లి సాయి దుర్గ కాలనీలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

**కీసర, సెప్టెంబరు30, ప్రభాతవార్తః** రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి తన సొంత నిధలతో నాగారం మున్సిపల్ పరిధిలోని రాంపల్లి సాయి దుర్గ కాలనీలో 12 లక్షలతో సీసీ రోడ్డు వేయడం చాలా సంతోషించ దగ్గ విషయమని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. శనివారం సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గోక కళావతి, కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## యూరియా కొరత ఉండకుండా చూడండి సారు

**-సబ్సిడిపై వేరుశనగ ఇవ్వాలి : రైతులు**
**-అధికారులు దృష్టికి తీసుకువెళ్తా : చైర్మన్**



సభలో మాట్లాడుతున్న పిఎసిఎస్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి

**ధారూర్ సెప్టెంబర్30, ప్రభాతవార్త :** యూరియా కొరతపై రైతులు ఆవేదన చెందరదని పిఎసిఎస్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి అన్నారు. వచ్చే రెండు రోజులలో యూరియా కొరత ఉండదని ఆయన స్పష్టం చేశారు. మండల కేంద్రంలోని పిఎసిఎస్ కార్యాలయంలో ప్రాథమిక వ్యవసాయ సంఘం మహాజన సభను శనివారం నిర్వహించి పలు అంశాలను చర్చించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ...సొసైటీలో 2060 సభ్యులు ఉండాగ ,1362 మందికి రుణమాఫీ వర్తించిందన్నారు. 698 మందికి ఇప్పటి వరకు రాలేదని ప్రభుత్వానికి నివేదిక పంపించామన్నారు. రుణం ముందే కట్టిన 54 మందికి రుణమాఫీ వర్తించిందన్నారు. రుణమాఫీ అర్హులైన వారు తిరిగి 94 మంది రుణాలు తీసుకున్నారని ఆయన పేర్కొన్నారు. రైతులు ఏదైనా విషయంపై సొసైటికి వస్తే సిబ్బంది రైతులతో దురుసుగా ప్రవర్తించకుండా మర్యాదపూర్వకంగా మాట్లాడి వారి సమస్యలు పరిష్కరించాలని సూచించారు. అనంతరం డాక్టర్ స్వామి నందన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ రాజు నాయక్, మండల సీనియర్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్, మండల వ్యవసాయ అధికారి ఝూన్సీ ,ఏఈవోలు, రైతులు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు

**-చేవెళ్ల సీనియర్ సివిల్ జడ్జి శ్రీదేవి హెచ్చరిక**



పల్గుట్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో రైతు అవగాహన సదస్సులో మాట్లాడుతున్న చేవెళ్ల సీనియర్ సివిల్ జడ్జి శ్రీదేవి

**చేవెళ్ళ, సెప్టెంబరు 30, ప్రభాతవార్త** రైతులకు నకిలీ విత్తనాలు విక్రయాలు చేస్తే కఠిన చర్యలు తీసకుంటామని చేవెళ్ల సీనియర్ సివిల్ జడ్జి శ్రీదేవి హెచ్చరించారు. జిల్లా న్యాయధికార సంస్థ అదేశాల ప్రకారం శనివారం చేవెళ్ల మండలం పల్గుట్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో రైతు వ్యవసాయ చట్టాలపై అవగాహన సదస్సులను నిర్వహించారు. ఈ సందర్బంగా చేవెళ్ల సీనియర్ సివిల్ జడ్జి శ్రీదేవి మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు నష్టం కల్గిస్తే చట్టంలో న్యాయం చేసేందుకు చట్టాలున్నాయన్నారు. రైతులకు ఏలాంటి ఇబ్బందులను కల్గిస్తే చట్టపరంగా శిక్షిస్తామన్నారు. కల్తి విత్తనాలు విక్రయాలు చేసిన వారిపై క్రిమినల్ కెసులను నమోదు చేయడంతో పాటు విత్తనాల విక్రయ లైసెన్స్‌ను రద్దు చేయడం జరుగుతుందన్నారు. కల్తీ మందులపై అవగాహన పెంచుకోవాలన్నారు. నాణ్యమైన విత్తనాలను రైతులకు అందించాలని, నాణ్యమైన విత్తనాలు అందించకుంటే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు యాదిరెడ్డి, కార్యదర్శి చంద్రశేఖర్, లీగల్ హెడ్ కౌన్సిల్ కుమార్, న్యాయవాదులు గీతవనజాక్షీ, రవీందర్, వెంకటేష్, సర్పంచ్ జనార్దన్‌రెడ్డి, పిసిసి కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య గర్జన మహాసభకు తరలిన ఆర్యవైశ్యులు



ఆర్యవైశ్య మహాగర్జనకు తరలివెళ్తున్న ఆర్యవైశ్యులు

**కొడంగల్, సెప్టెంబర్ 30ప్రభాతవార్త** తెలంగాణా రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అద్వర్యంలో ఆర్యవైశ్య కార్పోరేషన్ సాధన దీక్షలో భాగంగా శనివారం హైద్రాబాద్‌లో నిర్వహిస్తున్న ఆర్యవైశ్య గర్జన మహాసభకు కొడంగల్ నియోజకవర్గం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున ఆర్యవైశ్యులు తరలివెళ్ళారు. ఈ సందర్బంగా ఆర్యవైశ్య సంఘం నాయకులు కట్కం శివ కుమార్‌గుప్త, కొత్త ఎల్లయ్య గుప్త, నందారం శ్రీనివాస్‌గుప్త తదితరులు మాట్లాడుతూ... తెలంగాణా రాష్ట్ర ఏర్పాటులో ఆర్యవైశ్యుల పాత్ర చాలా కీలకమని, అటువంటి ఆర్యవైశ్యుల పట్ల ప్రభుత్వాలు చులకనగా చూడడం సమంజసం కాదన్నారు. ఇప్పటికైనా ఆర్యవైశ్యుల డిమాండ్లు నెరవేర్చాలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. తెలంగాణా రాష్ట్ర అవతరణలో భాగంగా అన్ని సామాజిక వర్గాలకు సమన్యాయం జరుగుతుందని అనుకున్నామని, కానీ ఆర్యవైశ్యులకు మాత్రం మొండి చేయి చూపించడం ఏంటని ప్రశ్నించారు. తమ డిమాండ్లను నెరవేర్చుకునేందుకు శనివారం తలపెట్టిన ఆర్యవైశ్య మహాగర్జనకు తరలివెళ్తున్నట్లు తెలిపారు. ఈసందర్బంగా కొడంగల్ పట్టణంతో పాటు మండల పరిధిలోని రుద్రారం తదితర గ్రామాల నుంచి ఆర్యవైశ్యులు పెద్ద ఎత్తున తరలివెళా ్ళరు.

## తొగట వీర క్షత్రియ సంఘం నూతన కమిటీ ఎన్నిక



సమావేశంలో మాట్లాడుతున్న సంఘం అధ్యక్షులు

**కొడంగల్, సెప్టెంబర్ 30ప్రభాతవార్త** కొడంగల్ తాలూకా తోగట వీర క్షత్రీయ సంఘం నూతన కమిటీని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం కొడంగల్ పట్టణంలోని శ్రీచౌడేశ్వరీ దేవాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. అద్యక్షులుగా దేవరకొండ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా పి. లక్ష్మీనారాయణ, ఉపాద్యక్షులుగా గైద అంజిలయ్య, కోషాధికారిగా పెద్దకొట్ల రతీష్, గౌరవ అద్యక్షులుగా రూమాండ్ల నర్సిములు, సంఘటన కార్యదర్శిగా కొంతం విఠల్, ప్రచార కార్యదర్శిగా మంచాల బాల్‌రాజ్, సలహదారులుగా హకీం బాల్‌రాజ్, దేవరకొండ రమేష్, దేవరకొండ వెంకటేష్, పోసశ్రీనివాస్, ఎర్రోళ్ళ అజయ్ తదితరులను కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్బంగా నూతన అద్యక్ష, ప్రధాన కార్యదర్శి మాట్లాడుతు సంఘం ఐక్యతకు, బలోపేతానికి కృషి చేస్తు సేవా కార్యక్రమాలు నిర్వహించి సంఘానికి మంచి గుర్తింపు తెస్తామని అన్నారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పౌరహక్కులపై ప్రజలకు అవగాహన

**బొంరాస్‌పేట్, సెప్టెంబర్30, ప్రభాతవార్త :** బొంరాస్‌పేట్ మండలం నాందార్‌పూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఎస్ఐ శంకర్, రెవెన్యూ సిబ్బంది ఆర్ఐ రవిచారి అధ్వర్యంలో గ్రామపంచాయతీ భవనంలో ప్రజలకు పౌరహక్కులపై అవగాహన కల్పించారు. ప్రజలు భారతరాజ్యాంగం కల్పించిన హక్కులపై ప్రతి ఒక్కరు అవగాహన కల్గి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ వసతిగృహం ఇంచార్జి, గ్రామసర్పంచ్ వెంకట్‌రెడ్డి, గ్రామప్రజలు పాల్గొన్నారు.



పౌరహక్కులపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం